నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

CHANGE OF NAME

★I, NAREDDY SRIDHAR, S/o. Nareddy Malla Reddy, R/o. 1-48/3, Lakshmipur, Ramadugu, Karimnagar, TS, have Changed My Name as NAREDDY SRIDHAR REDDY, S/o. Nareddy Malla Reddy.
NT-320747

★I, MATTA SURENDAR REDDY, S/o. Matta Narayana Reddy, R/o. 8-7-286/1, Hanuman Nagar, Karimnagar, TS, have Changed My Name as MATTA SURENDER REDDY, S/o. Matta Narayana Reddy.
NT-320747

★I, CHERLAKOLA RAMSURSH, S/o. Chandra Reddy, R/o. 2-24, Pegadapally, Jagityal, TS, have Changed My Name as CHERLAKOLA RAMSURESH, S/o. Chandra Reddy.
NT-320747

★I, SABERABEE, W/o. Mohammed Azeez, R/o. 4-1-553/1, Balaji Road, Korutla, Jagityal, TS. I have Changed My Name as SABERA, W/o. Mohammed Nasar.
NT-320747

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# కాంగ్రెస్ తీరుతోనే బలిదానాలు

- చిదంబరం సారీతో అమరుల ప్రాణాలు తిరిగి వస్తాయా?
- రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు
- తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 17: నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి కేంద్ర మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటనను తిరిగి వాపస్ తీసుకోవడం వల్లే వెయ్యి మందికిపైగా యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేడు తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తాము ఆలస్యం చేయడం వల్లే కొందరు యువకులు మృతి చెందింది వాస్తవమేనని చిదంబరం ఒప్పుకొని సారీ చెప్పడంతో పోయిన ప్రాణాలు తిరిగి వస్తాయా..? అని మండిపడ్డారు. పట్టణంలోని సిటీ సెంట్రల్‌హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నాడు సీమాంధ్ర లాబీయింగ్ వల్లే చిదంబరం నవంబర్ 9న ప్రకటన ఇచ్చి వాపస్ తీసుకోవడంతో ఎందరో విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని వాపోయారు. ఏ ఒక్కరోజు తెలంగాణ కోసం బలిదానాలు చేసిన వారికి అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ సానుభూతి గాని, సంతాపం గాని తెలుపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ తొమ్మిదిన్నరేండ్ల అనంతరం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తెలంగాణకు వచ్చిన చిదంబరం సారీ చెప్పి తప్పించుకోవాలని చూడడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. టీఎస్‌పీఎస్సీలో వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకున్న వాళ్లందరూ నిరుద్యోగులుగా భావించి, తెలంగాణలో నిరుద్యోగం ఎక్కువ ఉందని కాంగ్రెస్ చూపే ప్రయత్నం సరికాదన్నారు. వారిలో కూడా చాలా మంది ఉద్యోగాలు పొందారని, ఇప్పటికే తెలంగాణలో 1,60,000 మందికి ఉద్యోగాలు కల్పించడమే గాక 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక కంపెనీలను సాధించి యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి కల్పిస్తున్నదన్నారు. నిరుద్యోగుల పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని, కల్లబొల్లి మాటలతో ఓట్లు రాబట్టాలని చూస్తుందని ఆరోపించారు. నిరుద్యోగులకు నిజమైన న్యాయం కేసీఆర్‌తోనే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.



హుజూరాబాద్ టౌన్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

### ఈటలకు రెండు చోట్ల డిపాజిట్ దక్కదు

హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతిసారి గులాబీ జెండానే ఎగిరిందని, ఈసారి కూడా బీఆర్‌ఎస్‌దే గెలుపని గెల్లు శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. స్వార్థంతో పార్టీ మారిన బీజేపీ నేత ఈటెల రాజేందర్ గత ఉప ఎన్నికలో అనేక హామీలు ఇచ్చారన్నారు. అందులో నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానల్లో ఉచిత వైద్యం, అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, యువకులందరికీ ఉద్యోగాలు కల్పిస్తానని, కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తెస్తానని ఇచ్చిన ఏ ఒక్క హామీని ఆయన రెండున్నరేండ్లలో నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈసారి నియోజకవర్గ ప్రజలు ఈటలకు రాజకీయ సమాధి కడుతారన్నారు. ఈటలకు హుజూరాబాద్, గజ్వేల్‌లో డిపాజిట్ కూడా దక్కదని గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. కేంద్రమంత్రి అమిత్ షాతో బీసీ సీఎం ప్రకటన చేయించుకొని, తానే సీఎంగా ప్రచారం చేసుకుంటున్న ఈటల మాటలను తెలంగాణ, నియోజకవర్గ ప్రజలు నమ్మరన్నారు. అలాగే కరీంనగర్‌లో పోటీ చేస్తున్న ఎంపీ బండి సంజయ్ ఏనాడు బీసీల సంక్షేమం కోసం, నియోజకవర్గ ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు. బండి సంజయ్‌ని కరీంనగర్ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పూటకో మాట మార్చే కాంగ్రెస్‌ను, కల్లబొల్లి మాటలు చెప్పే బీజేపీని ప్రజలు పట్టించుకోరని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వర్ధినేని రవీందర్‌రావు, ఆవాల హరిబాబు, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ తులసి లక్ష్మణామూర్తి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, తెలంగాణ జాగృతి నియోజకవర్గ ఇన్‌చార్జి కూకట్ల సంతోష్‌యాదవ్, నాయకులు చింత శ్రీనివాస్, విడపు రాజు, బత్తుల సమ్మయ్య, బండ సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిడ్డల త్యాగాలను అపహాస్యం చేస్తే సహించేది లేదు



మానకొండూర్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు దరువు ఎల్లన్న

- ఉద్యమాన్ని అణిచివేసింది కాంగ్రెస్సే
- విద్యార్థుల బలిదానాలు, కేసీఆర్ ఆమరణ దీక్షతోనే ప్రత్యేక రాష్ట్రం
- తెలంగాణ అనివార్య పరిస్థితుల్లోనే వచ్చింది తప్పా కాంగ్రెస్ ఇచ్చిన భిక్ష కాదు
- బీఆర్‌ఎస్ నాయకుడు దరువు ఎల్లన్న

మానకొండూర్, నవంబర్ 17: తెలంగాణ ఉద్యమంలో అమరులైన బిడ్డల త్యాగాలను కాంగ్రెస్ నాయకులు అపహాస్యం చేస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ నాయకుడు దరువు ఎల్లన్న హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో జరిగిన బలిదానాలపై కాంగ్రెస్ నేత పీ చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అడుగడుగునా అణిచి వేయడానికి కుట్రలు చేసింది కాంగ్రెస్ నాయకులేనని పేర్కొన్నారు. కాళ్లు, చేతులు విరిగి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులు, తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలకు కారణం కాంగ్రెస్సేనని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని మేము ఇచ్చినం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలకు కొంచమైనా సిగ్గుండాలన్నారు. విద్యార్థి, యువకుల బలిదానాలు, కేసీఆర్ ఆమరణ దీక్షతో రాష్ట్రం అగ్నిగుండంగా మారితే అనివార్య పరిస్థితుల్లో ఢిల్లీ పెద్దలు తెలంగాణ ఇచ్చారే తప్ప ప్రేమతో కాదని తేల్చిచెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మళ్లీ ఆగం చేయడానికి కాంగ్రెస్ నాయకులు డబ్బుల సంచులతో వస్తున్నారని, అలాంటి గద్దల బారిన పడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేసుకోవద్దని హితువు పలికారు. తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలను అపహాస్యం చేస్తున్న కుట్రపూరిత కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీకి ఓటువేస్తే తెలంగాణ అమరుల ఆత్మలు ఘోషిస్తాయని తెలిపారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను మనం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అమరవీరుల ఆకాంక్ష నెరవేరాలంటే ఉద్యమంలో ఎగిరిన గులాబీ జెండా, ఉద్యమ నేపథ్యంతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణను ఆగం చేయడానికి, ఉద్యమకారులను ఓడించడానికి డబ్బు సంచులతో వస్తున్న కాంగ్రెస్ ద్రోహులకు కర్రు కాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. ఒక ఉద్యమకారుడిగా, ఉస్మానియా యూనివర్సిటీ బిడ్డగా, జైలు జీవితం గడిపిన వ్యక్తిగా చెబుతున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమి కొట్టి, ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో నాయకులు సాన వేణు, ప్రదీప్, తిరుపతి, పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్, పిండి సందీప్, బొజ్జ చంద్రయ్య, వెంకటస్వామి, కిషన్ పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలకు ఎమ్మెల్సీ కవిత

- ఎన్నికల ప్రచారానికి రాక
- జగిత్యాల, రాయికల్, బీర్‌పూర్ మండలాల్లో కార్నర్ మీటింగ్స్



జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 17: జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కవిత శనివారం పర్యటించనున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌కు మద్దతుగా నియోజకవర్గం పరిధిలోని జగిత్యాల పట్టణం, రాయికల్, బీర్‌పూర్ మండలాల్లో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం, కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. ఉదయం రాయికల్ మండలంలోని మైతాపూర్‌లో, ఇటిక్యాల, తాట్లవాయి–కట్కాపూర్ ఎక్స్ రోడ్, బీర్‌పూర్, మధ్యాహ్నం రాయికల్ మండలంలోని అల్లీపూర్, రాయికల్ పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్, గాంధీ విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్, ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం సాయంత్రం ఏడు గంటలకు జగిత్యాల పట్టణంలో మంచినీళ్ల బావి వద్ద కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కామాంధుడికి యావజ్జీవ శిక్ష

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 17: కుర్‌కురే కొనుక్కునేందుకు వెళ్లిన ఎనిమిదేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ ఓ కామాంధుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.7వేల జరిమానా విధిస్తూ జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సుగాలి నారాయణ శుక్రవారం తీర్పునిచ్చారు. జగిత్యాల సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన ఓ కుటుంబం ఉపాధి నిమిత్తం మెట్‌పల్లికి వచ్చారు. మెట్‌పల్లి ఠాణా పరిధిలోని ఒక కాలనీలో నివసిస్తున్నారు. అయితే వారి ఎనిమిదేండ్ల పాప కుర్‌కురే కొనుక్కునేందుకు 2014 జూన్8న తన ఇంటి దగ్గరలో ఉన్న ముస్తఫా కిరాణా షాప్‌కు వెళ్లింది. ఇదే అదునుగా తీసుకున్న షాప్ నిర్వాహకుడు ముస్తాఫా, బాలికను దుకాణా వెనుకాలకు తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లి, తండ్రి వెతికారు. దుకాణం వెనుక వైపు నుంచి కూతురు రావడాన్ని గమనించారు. ఏమైందని అడుగగానే ఏడుస్తూ జరిగిన విషయాన్ని తన తల్లికి వివరించింది. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ ముస్తాఫా బెదిరించాడని, అత్యాచారం చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలని తల్లి మెట్‌పెల్లి ఠాణాలో ఫిర్యాదు చేయగా, పోలీసులు సెక్షన్ 376(2)(ఐ)(n)366, 506,4&5(ఎం) రెడ్‌విత్ 6 ఆఫ్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్ఐ రాజేశ్, సీఐ రాజశేఖర్ రాజు, డీఎస్పీలు నర్సయ్య, పరమేశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. పీపీ, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంతో నిందితుడు ముస్తాఫాకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.7వేల జరిమానా విధిస్తూ జగిత్యాల అడిషనల్ సెషన్ జడ్జ్ ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ న్యాయమూర్తి సుగాలి నారాయణ శుక్రవారం తీర్పునిచ్చారు. కేసులో నిందితుడిగా శిక్ష పడేలా చేసిన పీపీ బాల త్రిపుర సుందరి, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, సీఎంఎస్ ఎస్ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్స్ రంజిత్ కుమార్, సీఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజును ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అభినందించారు.